

## ఆధునిక సాంకేతికతకు పెద్దపీట



కిట్స్‌లో ప్రసంగిస్తున్న ఆచార్యులు బి.రఘుకుమార్

**వింజనంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే:** నేడు అనేక దేశాలు ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తున్నాయి. ప్రపంచంలోని అనేక దేశాలు అధునాతన విమానాలు తయారు చేస్తున్నాయని, విద్యార్థులు ఆ స్థాయికి ఎదగాలని విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ బి.రఘుకుమార్ అన్నారు. వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. గడియారం నడిచే విధానంపై ఆధారపడి విమాన యానం ఉంటుందని చెప్పారు. ప్రతి విద్యార్థి సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని చదువుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ పి.బాబు, విభాగ అధిపతి రామకోటయ్య సదస్సును పర్యవేక్షించారు.

**A Guest Lecture on “Gyroscopic Couple and its Effects of different bodies” by Dr. B. Raghu Kumar**